ప్రజాశక్తి

బుధవారం 4 జూన్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డికె.బాలాజీ, చిత్రంలో యార్లగడ్డ, రాజా, కాగిత

10న సాగునీరు విడుదల

- కాల్వల మరమ్మతుల్లో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం
- గుర్రపు డెక్క, తూడు తొలగింపునకు ఆదేశం
- పనులు పూర్తికాకపోవడంపై ఎంఎల్ఏల విమర్శలు
- వారంలోగా పూర్తికి జిల్లా నీటి పారుదల సలహా మండలిలో నిర్ణయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కాల్వలకు ఈనెల 10వ తేదీన సాగునీరు విడుదల చేస్తున్నట్లు జల వనరుల శాఖాధికారులు ప్రకటించారు. మచిలీపట్నం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం కష్ణాజిల్లా నీటిపారుదల సలహామండలి 42వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎంఎల్ఏ యార్లగడ్డ వెంకట్రావు, పెడన, పామర్రు ఎంఎల్ఏలు కాగిత కష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈనెల 10న కాల్వలకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారులు ప్రకటించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్, నీటిపారుదల సలహా మండలి చైర్మన్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ సాగునీటి కాల్వల పనులకు సంబంధించిన టెండర్లు ఖరారైనా పనులు ముందుకు సాగకపోవడం పట్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కాల్వల్లో పూడికతీత, గుర్రపు డెక్క, తూడు తొలగింపు పనులు వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పనులు పూర్తికాకుండా నీరు విడుదల చేస్తే ప్రయోజనం శూన్యం : ప్రభుత్వ విప్ యార్లగడ్డ

కాల్వల మరమ్మతులు పూర్తికాకపోవడంపై ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్వల్లో

(మిగతా 2లో)

సర్వేల జాతర

- 16 రకాల సర్వేలతో బెంబేలు
- పని వత్తిడిలో అధికారులు, ఉద్యోగులు

ప్రజాశక్తి - విజయవాడ

రకరకాల సర్వేలతో నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు పని వత్తిడితో కుంగిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ అంశాలకు సంబంధించి 16 రకాల సర్వేలు జరుగుతున్నాయి. ఈ సర్వే పని అంటేనే అధికారులు, ఉద్యోగులు హడలెత్తిపోతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు తాజాగా చేపట్టిన యోగాంధ్ర సర్వే దగ్గర నుంచి ఆస్తి పన్ను పెంపు రీ-సర్వే, బర్త్ సర్టిఫికెట్ సర్వే, హౌస్‌హోల్డ్స్ జియోట్యాగింగ్ సర్వే, ఇకెవైసి సర్వే, నిరుద్యోగుల గుర్తింపు, జాబ్‌పై ఇష్టం ఉందా లేదా వర్క్ ఫ్రమ్ హోం సర్వే, పలానా డోర్ నెంబర్‌లో నివాసం ఉంటున్నాడా లేదా అనేదానికి హౌస్‌హోల్డ్ సర్వే, అలాగే ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఎవరు, వారెంత మంది ఉన్నారు, ఎపిలోనే ఉన్నారా లేదా ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు వెళ్లారా అనే అంశాల ఆధారంగా చేపట్టిన సర్వే ఉద్యోగులకు ఊపిరాడనీయడంలేదు. అలాగే ఆధార్‌లో లేని పిల్లల నమోదు, 15-16 సంవత్సరాల యువతకు యోగా ఇష్టంగా ఉందా లేదా అనే అంశంపై సర్వే, ఇదే రీతిలో వెల్ఫేర్, పోలీసు ఇలా ప్రతి విభాగానికి, అలాగే వేర్వేరు అంశాలకు సంబంధించిన 16 రకాల సర్వేలు చేయాలని ప్రభుత్వం పురమాయించింది. ప్రతి దానికీ ఒటిపి ఇవ్వొద్దని స్వయంగా ప్రభుత్వమే ప్రజలకు చెబుతుంటే... మరోవైపు ప్రజల వద్దకు వెళ్లి ఆయా సర్వేలకు సంబంధించి సచివాలయాల సిబ్బంది ఒటిపి అడుగుతున్నారు. ప్రజలకు కలుగుతున్న పలు సందేహాలతో ఒటిపి చెప్పడానికి ఇష్టపడడంలేదని ఉద్యోగులు వివరిస్తున్నారు. నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం, వివిధ పథకాలు, వాటి అమలు ఇలా నిత్యజీవితంలో ప్రజలకు అవసరమైన వాటి అమలును విస్మరిస్తూ.. వివిధ రకాల సర్వేల్లో అధికార యంత్రాంగం మొత్తం నిమగ్నమైంది. వీటి కారణంగా ఉపయోగం కన్నా నష్టమే అధికంగా జరుగుతుందని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో సర్వేలు చేయడమే తప్ప, ఎటువంటి ప్రయోజనం ఉండదని సర్వే నిర్వహిస్తున్న సిబ్బందే చెబుతున్నారు. ధరల నియంత్రణ,

(మిగతా 2లో)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో వివిధ అంశాలకు సంబంధించి 16 రకాల సర్వేలు జరుగుతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాల మేరకు తాజాగా చేపట్టిన యోగాంధ్ర సర్వే దగ్గర నుంచి ఆస్తి పన్ను పెంపు రీ-సర్వే, బర్త్, హౌస్‌హోల్డ్స్ జియోట్యాగింగ్, ఇకెవైసి, నిరుద్యోగుల గుర్తింపు, జాబ్, వర్క్ ఫ్రమ్ హోం, వలసలు తదితర అంశాలకు సంబంధించిన సర్వేలతో సంబంధిత ఉద్యోగులకు ఊపిరాడనీయడంలేదు. ప్రతి దానికీ ఒటిపి ఇతరులకు ఇవ్వొద్దని స్వయంగా ప్రభుత్వమే ప్రజలకు చెబుతుంటే... మరోవైపు ప్రజల వద్దకు వెళ్లి ఆయా సర్వేలకు సంబంధించి ఉద్యోగులు ఒటిపి అడుగుతున్నారు. దీంతో ప్రజలకు కలుగుతున్న పలు సందేహాలతో ఒటిపి చెప్పడానికి వారు ఇష్టపడడంలేదు. ధరల నియంత్రణ, పన్నుల భారం, నిరుద్యోగం, అభివృద్ధి పనులకు నిధులు లేకపోడం, రేషన్‌కార్డులు, పెన్షన్లు తదితర అనేక అంశాలు, వాటి పరిష్కారం దిశగా పని చేయాల్సిన ప్రభుత్వం...సర్వేల పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శలు వస్తున్నాయి. దీనికితోడు గుదిబండలా తయారైన సర్వేల కారణంగా రోజువారీ విధులకు కూడా ఆటంకం కలుగుతోందని సంబంధిత ఉద్యోగులు వాపోతున్నారు.

రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కృషి

ఎంపి శివనాథ్, ఎంఎల్ఏ బొండా

ప్రజాశక్తి-విజయవాడ : రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తున్నట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, సెంట్రల్ ఎంఎల్ఏ బొండా ఉమామహేశ్వరరావు చెప్పారు. సెంట్రల్ నియోజకవర్గంలోని పలు రైల్వే సమస్యలను వారు మంగళవారం పరిశీలించారు. గుణదల డాన్ భాస్కో స్కూల్ ఆర్‌ఓబి, దేవినగర్ - వాంబే కాలనీ ఆర్ యు బి, మధురానగర్ ఆర్‌ఓబి, ఇతర సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పెండింగ్ ప్రాజెక్టులను ఎమ్మెల్యే బొండా ఉమ తన దృష్టికి తీసుకొని వచ్చారని, రైల్వే అధికారులతో చర్చించి పెరిగిపోతున్నటువంటి ట్రాఫిక్ జామ్, రోజు వారీ పనుల కోసం ప్రజలు ఎంతోమంది రైల్వే ట్రాక్కు దాటుతూ పలువురు మత్యువాత పడుతున్నటువంటి సంగతిని తెలిపారన్నారు. బొండా ఉమా మాట్లాడుతూ విజయవాడ రైల్వే జంక్షన్ అవడం వలన మెయిన్ రైల్వే లైన్లు ఒక పక్కన విజయవాడ - హౌరా, వైజాగ్-సికింద్రాబాద్, గూడ్స్ లైన్ అన్ని కూడా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మీదగానే ఉన్నాయన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గతంలోనే సిఎం చంద్రబాబు దృష్టికి, రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆరు ఆర్‌ఓబి బ్రిడ్జిలు, మరో మూడు ఆర్‌యుబిలు అవసరమని ప్రతిపాదించామ న్నారు. బుధవారం డిఆర్‌ఎంతో జరిగే సమావేశంలో సెంట్రల్ నియోజకవర్గం లోని రైల్వే సమస్యలను ఎంపి శివనాథ్ ప్రస్తావించి పరిష్కరించేస్తారన్నారు. అవసరమైన ఆర్‌యుబి, ఆర్‌ఓబిల ప్రతిపాదనలతో త్వరలో ఢిల్లీ వెళ్లి కేంద్ర రైల్వే శాఖ మంత్రి, రైల్వే బోర్డ్ చైర్మన్ ను నియోజకవర్గ శాసనసభ్యులుగా తాను, కేశినేని శివనాథ్ (చిన్ని) కలుస్తామని వివరించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలను పరిశీలిస్తున్న ఎంపి శివనాథ్, ఎంఎల్ఏ బొండా

ఎసిబి వలలో అటవీ అధికారి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా అటవీ శాఖ కార్యాలయంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న జయప్రకాష్ మంగళవారం రూ.18 వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి డిఎస్‌పి పివి.సుబ్బారావు కథనం ప్రకారం... ఓ టింబర్ డిపోను రెన్యువల్ చేయడానికి యజమాని రవీంద్ర బాబు అన్ని పత్రాలు సమర్పించినప్పటికీ రెన్యువల్ చేయకుండా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయప్రకాష్ కొంత మొత్తంలో లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడానికి ఇష్టం లేని రవీంద్ర బాబు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎసిబి అధికారి ఎంవిఎస్ నాగరాజు పాల్గొన్నారు.

పట్టుబడిన జయప్రకాష్

2కె రన్ సందర్భంగా గాలిలోకి బెలూన్లు ఎగురవేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, 'భైరవం' చిత్రం హీరోలు మంచు మనోజ్, నారా రోహిత్, దర్శకుడు విజయ్ కనకమేడల తతదితరులు

మచిలీపట్నంలో 2కె రన్

- ప్రారంభించిన మంత్రి కొల్లు
- సందడి చేసిన 'భైరవం' యూనిట్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలో మంగళవారం 'భైరవం' సినిమా యూనిట్ సందడి చేసింది. మంగనపూడి బీచ్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన 2కె రన్‌లో ఈ చిత్రం కథానాయకులు మంచు మనోజ్, నారా రోహిత్, దర్శకుడు విజయ్ కనకమేడల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ మచిలీపట్నం రావటం ఆనందం కలిగించిం దన్నారు. నారా రోహిత్

(మిగతా 2లో)

ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ నగర కార్యదర్శులు డి.శంకర్, జి.కోటేశ్వరరావు

ఇళ్లు, స్థలాలపై హామీలను అమలు చేయాలి

ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నేరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యాన మంగళవారం విజయవాడలోని తాహశీల్దారు కార్యాలయం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల నుంచి అర్జీల స్వీకరణ చేపట్టారు. సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకష్ణ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నిక సమయంలో ప్రజలను రెచ్చగొట్టే వాగ్దానాలు చేసి అధికారం దక్కిన తరువాత వాటిని పూర్తిగా గాలికొదిలేసి ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు మేలు చేసేందుకు పాలన విధానాలను మార్చకుండా సొంత ఏజెండాతో పాలన సాగిస్తూ పేద ప్రజల ఆశలపై నీళ్ళు చల్లుతున్నాయని ఇళ్లు, ఇళ్ల స్థలాలపై కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కారక్రమంలో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర నాయకులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, బుట్టి రాయప్ప పాల్గొన్నారు.

లౌకిక శక్తుల ఐక్యతకు కృషి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఉంగుటూరు : లౌకిక శక్తులను కూడగట్టి పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. హనుమాన్‌జంక్షన్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మూడు రోజులుగా జరుగుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యకర్తల శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. శిక్షణా తరగతుల ముగింపులో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నయా ఫాసిస్టు లక్షణాలు కలిగిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో టిడిపి, జనసేన సమర్ధించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న వైసిపి కూడా బిజెపికి కొమ్ముకాస్తోందని విమర్శించారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించిగానీ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కానీ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపైగాని కేంద్ర ప్రభుత్వాన్ని కనీసం ప్రశ్నించగలిగే స్థితిని కోల్పోయిందని విమర్శించారు. మతతత్వానికి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సిపిఎం నిరంతరం పోరాడుతుందన్నారు. ఉగ్రదాడిని అరికట్టడంలో, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇలాంటి స్థితిలో కూడా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైసిపి...కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో లౌకిక శక్తులను కూడగట్టి ఐక్యంగా పోరాటాలు నిర్వహించేందుకు, అన్ని వర్గాల ప్రజలను కూడగట్టి ఉద్యమించేందుకు సిపిఎం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శీలం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి బియ్యం పంపిణీ బాధ్యత

పనిభారంతో ఆవేదన చెందుతున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు

విజయవాడ : వృద్ధులకు, వికలాంగులకు రేషన్ బియ్యం, ఇతర నిత్యావసరాలు పంపిణీ చేసే బాధ్యత తమకు అప్పగించడం సరికాదని పలువురు సచివాలయ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. సచివాలయ ఉద్యోగులకు బియ్యం మూటలు మోసే పనిని అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరేళ్లుగా ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి సేవలందిస్తున్నామని, అయితే తమకు స్పష్టమైన జాబ్‌ఛార్టు లేకపోవడంతో జూన్ 1వ తేద నుండి వృద్ధులకు, వికలాంగులకు బియ్యం పంపిణీ చేసే బాధ్యత అప్పగించి ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన చెందుతున్నారు. అలాగే విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంట్లకు కూడా అడ్మిన్ చేసే విధులను కూడా కేటాయిస్తున్నారని, ఈ విధులను నిరాకరించిన 126 మందికి షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని విమర్శిస్తున్నారు. అంతేగాక అడ్మిన్‌కు ఉన్న లాగిన్ వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఇచ్చి బలవంతంగా పనిచేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిఎస్‌డబ్ల్యుఎస్ డిపార్టుమెంట్‌లో ప్రతి సచవాలయానికి ఫస్ట్ అడ్మిన్ తర్వాత ఇడిపిఎస్‌లు ముగ్గురు పొజిషన్ వెల్ఫేర్లు పనిచేస్తున్నారని చెబుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా బలవంతంగా అధికారులు పనిచేయిస్తూ ఉద్యోగులకు విలువ లేకుండా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. తాము కూడా ఉద్యోగులమనే భావన వారిలో ఉండడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మార్కెట్ల తరలింపునకు సహకరించాలి

ప్రజాశక్తి-విజయవాడ : మహంతి మార్కెట్, మ్యాంగో మార్కెట్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ తరలించేందుకు నగరపాలక సంస్థకు సహకరించాలని చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ కోరారు. విఎంసి ప్రధాన కార్యాలయంలో ఇన్‌చార్జి ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ లతతో కలిసి చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్‌రత్నకుమార్ మహంతి మార్కెట్, మాంగో మార్కెట్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులతో మార్కెట్ తరలింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విఎంసి డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, టౌన్ ప్లానింగ్ మరియు ఎస్టేట్ సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో శ్రామికుల్లో నూతనోత్సాహం : లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యే కార్మికులకు యోగాసనాలు దివ్య ఔషధం వంటివని.. ఆసనాలను ఆచరించి నూతనోత్సాహం పొందడం ద్వారా మరింత సమర్ధవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్ శాఖ, కార్మిక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కార్మికుల థీమ్ యోగాసనాల కార్యక్రమం జరిగింది. కలెక్టర్ లక్ష్మీశ, ఉపకార్మిక కమిషనర్ సీహెచ్ ఆశారాణి, వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్‌లు కార్మికులతో కలిసి యోగాసనాలను ప్రాక్టీస్ చేశారు. డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామతల్లేహి, డా. రత్నప్రియదర్శిని పాల్గొన్నారు.

PASSPORT MISSING

I SHAIK ALTAF S/o.SHAIK IMAM, Age:20,Resident of D. No. 7-120 main road Mustabada, Gannavaram Mandal, Krishna District. I lost my original passport No. **V3162219** on 28-05-25 While going for xerox centre in mustabada. If found please report to call 7799985786.

మొదటిపేజీ తరువాయి

సర్వేల జాతర

పన్నుల భారం, నిరుద్యోగం, అభివృద్ధి పనులకు నిధులు లేకపోడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విఎంసికి మంజూరు కావాల్సిన వందల కోట్ల నిధులు పెండింగ్‌లో ఉండడం, రేషన్‌కార్డులు, పెన్షన్లు తదితర అనేక అంశాలు, వాటి పరిష్కారం దిశగా పని చేయాల్సిన ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు...వాటిని పూర్తిగా విస్మరిస్తూ...ఆయా సర్వేలతోనే సరిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ సర్వేలకు సమయపాలన అంటూ లేదని, ఎప్పుడు విధులకు వెళుతున్నామో... ఎప్పుడు ఇళ్లకు వెళుతున్నామో తమకే తెలియని విధంగా పరిస్థితి తయారైందని సిబ్బంది వాపోతున్నారు. సర్వే విధులు ప్రారంభమైన దగ్గర నుంచి తమ తమ విభాగాల్లో అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి సంబంధించిన రోజువారీగా చేయాల్సిన విధులు మూలనపడుతున్నాయని అంటున్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి రేయింబవళ్లు శ్రమిస్తున్నా అనేక అవాంతరాలు, అడ్డంకుల నడుమ సర్వేలు కూడా సరిగా చేయలేకపోతున్నామని ఉద్యోగులు వాపోతున్నారు. గుదిబండలా తయారైన సర్వేల కారణంగా విధులకు రావాలంటేనే అయిష్టతగా ఉంటోందని, కొన్ని సందర్భాల్లో ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అంటున్నారు. క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సాధ్యాసాధ్యాలను, వాటి వలన ఎంత వరకు లాభం నష్టం అనేది పట్టించుకోకుండా "ప్రభుత్వం ఆదేశించింది...మీరు చేయాల్సిందే, ఆరు నూరైనా... సర్వే పూర్తి కావాల్సిందే" అనే పద్దతిలో ఆయా విభాగాల ఉన్నత స్థాయి అధికారులు హుకుం జారీ చేస్తున్నారు. దీంతో చేసేది లేక తీవ్ర అవస్థలు పడుతూ తప్పక చేయాల్సి వస్తోందని ఉద్యోగులు తమ బాధను వెళ్లగక్కుతున్నారు. ప్రస్తుతం 'యోగాంధ్ర' సర్వే వచ్చి పడింది. దీని వలన సగటు కార్మిక, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఎంత వరకు ఉపయోగమయో తెలియదుకానీ సర్వే పేరుతో ఇబ్బంది పెడుతున్నారని విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యోగుల దగ్గర నుంచి ఆయా సచివాలయాల ఉద్యోగుల వరకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన 14 రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసే దానిలో బాగంగా ప్రతి డివిజన్లో యోగా సెంటర్లను ఏర్పాటు చేయడం, దానికి ఔత్సాహికులను రప్పించేలా చేయడం, రోజూ వారితో యోగా చేయించడం, వారిలో కొందరికి శిక్షణ ఇచ్చి తద్వారా వారితోనే మళ్లీ మరికొందరితో యోగా చేయించడం, బాగా నేర్చుకున్న వారిని గుర్తించి, మొదటి, ద్వితీయ బహుమతులు ఇవ్వడం వంటికి చేయాల్సి వస్తోంది. ఎవరెవరూ ఇష్టంగా ఉన్నారు, వారిని గుర్తించే దగ్గర నుంచి అనేక అంశాలను సర్వే చేయాల్సి రావడంతో ఎందుకొచ్చిన గొడవరా బాబు అనే రీతిలో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, తెల్లవారుజామున ఐదు గంటల నుంచే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయంతం చేయడానికి రావాల్సి వస్తోందని ఒక ఉన్నత స్థాయి అధికారి అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. గత నెల 14న రాష్ట్ర మున్సిపల్ శాఖ విడుదల చేసిన మెమో ప్రకారం ఆస్తి పన్ను పెంపు రీ-సర్వే ప్రక్రియపై సదరు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పటికే విపరీతంగా పెరిగిపోయిన ఆస్తి పన్నులు, మళ్లీ పన్ను పెంపుకోసం సర్వే చేయడానికి ఇళ్ల వద్దకు వెళ్తున్న సంబంధిత అధికారులు, ఉద్యోగులను ఇళ్ల యజమానులు పలుప్రశ్నలు సంధిస్తున్నారు. వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియక సదరు అధికారులు, ఉద్యోగులు మదనపడుతున్నారు.

మచిలీపట్నంలో 2కె రన్

మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో పర్యాటక శాఖ కీలకమన్నారు. మచిలీపట్నంనకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం క్రీడా స్ఫూర్తి కాగడాను వెలిగించి బీచ్ ఫెస్టివల్ ప్రమోషన్ నిమిత్తం మచిలీపట్నంలో 2కె రన్ నిర్వహించారు. పట్టణంలోని కోనేరు సెంటర్ నుంచి లక్ష్మీ టాకీస్ వరకు రన్ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. మచిలీపట్నం ఎంపి బాలశౌరి, కష్ణాజిల్లా ఎస్పీ.ఆర్ గంగాధర్ రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ రన్‌లో డాల్ఫిన్ వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈకార్యక్రమంలో విద్యార్థుల సాంస్కతిక నత్య ప్రదర్శనలు, సంగీతం నగరవాసులను ఆకట్టుకుంది. సినీ నటులను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు.

10న సాగునీరు విడుదల

పూడికతీత పనులు, గుర్రపు డెక్క తూడు తొలగింపు పనులు పూర్తి కాకుండా సాగునీరు విడుదల చేస్తే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. నారుమడులు పోసుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారాని అధికారులను ప్రశ్నించారు. ఈ విషయంపై సమావేశానికి హాజరైన నీటి సంఘాల అధ్యక్షుల అభిప్రాయాలను ఆయన కోరారు. తమ ఆయకట్టు పరిధిలోని కాల్వల్లో పూడికతీత పనులు, తూడు, గుర్రపు డెక్క తొలగింపు జరగలేదేని, కాల్వ గట్లకు గండ్లు కూడా పూడ్చలేదని పలు నియోజకవర్గాల నీటి సంఘాల అధ్యక్షులు చెప్పారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలోని ఏలూరు కాల్వ గండ్లను పూడ్చలేదని, గుర్రపు డెక్క, తూడు వంటి కలుపు మొక్కలను తొలగించలేదని, దీంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందని వివరించారు. ఆ పనులు పూర్తయ్యాకే నీటిని విడుదల చేయాలని కోరారు. ఆయా పనులను చేపట్టడానికి అధికారుల వద్ద ఎటువంటి ప్రణాళికలు ఉన్నాయని యార్లగడ్డ ప్రశ్నించారు.

శివారు ప్రాంతాలకు నీరందించాలి

పెడన ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్

పెడన ఎంఎల్ఎ కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలోని కాల్వలు శివారు ప్రాంతంలో ఉండడంతో సాగునీరు అందటం కష్టంగా ఉందన్నారు. ప్రధానంగా కత్తివెన్ను మండల పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందడంలేదన్నారు. ఈనేపథ్యంలో తమకు అనుకున్న సమయంలోనే సాగునీటిని విడుదల చేయాలని శాసనసభ్యులతోపాటు నీటి సంఘాల అధ్యక్షులు కోరారు.

నియోజకవర్గం యూనిట్‌గా నిధులు విడుదల చేయాలి

పామర్రు ఎంఎల్ఎ కుమార్ రాజా

పామర్రు ఎంఎల్ఎ కుమార్ రాజా మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలోని కొమరవోలు, మోపర్రు డ్రెయిన్ల పనులు పూర్తి కాలేదని, గండ్లు పూడ్చలేదని అన్నారు. ఈ నేపథ్యంలో రైతులే ముందుకు వచ్చి స్వయంగా పనులు చేసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని నిధులు కేటాయించాలని జలవనరుల శాఖ అధికారులను కోరారు. తమ నియోజకవర్గంలో నారుమడులు పోసుకునేందుకు 60 శాతం మంది రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈసమావేశంలో జలవనరుల శాఖ ఎస్ఇ మోహన్ రావు, ఈఈ కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు, నీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల అధ్యక్షులతోపాటు బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్‌డిఓలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్ తదితరులు పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE XII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
A.S. No. 152/2024
BETWEEN:
Kosuri Venkataratnam ..... Appellant
AND
Miriyam Lakshmi Narayana ...Respondent
To
Miriyam Lakshmi Narayana S/o. Venkata Narayana H. No.20-6-70/A Ramalinge swarapet, Ayodhya Nagar Vijayawada-11
The above numbered suit stands posted to 04.07.2025 for appearance of the respondent to answer the claim of the appellant either in person or through his advocate in the above numbered court from 10.30 A.M. onwards failing which the claim of the petitioner will be decided in your absence as per law.
//BY ORDER//
Vijayawada
Date: 12-5-25
B. KOTI REDDY
B.S. RATNAKAR REDDY
ADVOCATES
Off: Ammana Estates Governorpet
Vijayawada-520002
Mob: 9490148500 Off: 0866-2432799

గోవధకు పాల్పడితే శిక్ష : కలెక్టర్

పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గోవధకు పాల్పడిన, అందుకు తోడ్పడిన వారు చట్టరీత్యా శిక్షార్హులని, రానున్న బక్రీద్ సందర్భంగా జిల్లాలో గోవధగాని , గోవుల అక్రమ రవాణా గాని జరగకుండా నియంత్రించాలని, చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులు ఆదేశించారు. ఈనెల 7వ తేదీన బక్రీద్ పండుగ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో గోవధ నిషేధం పై సంబంధిత అధికారులతో స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ గోవద నిషేధము పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం గోవధను నిషేధించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా, డివిజన్, మండల గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కలిగే విధంగా విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా గో సంరక్షణ జంతు సంక్షేమ సంఘాల సభ్యులు గణేషు, కళ్యాణి రత్న సాయి, తెలంకాయల లీల కుమారి మాట్లాడుతూ పెడన గుడివాడ తదితర ప్రాంతాల్లో గోవధ జరుగుతున్నప్పుడు అడ్డుకుంటే బెదిరిస్తున్నారని, పోలీసులకు తెలిపినప్పటికీ సరిగా స్పందించలేదని కలెక్టర్ దష్టికి తీసుకొని వచ్చారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇకపై జిల్లాలో గోవధ గాని, గోవుల అక్రమ రవాణా గాని జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, గట్టినిగా ఉంచి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి గోవధను నియంత్రించాలన్నారు. సరిహద్దు చెక్పోస్టులో సరిగా తనిఖీలు చేయాలన్నారు. ధ్రువీకరణ పత్రం లేకుండా ఏ పశువును వధించరాదని ముఖ్యంగా గోవులు పాలు ఇవ్వకపోయినా, ఇతర పశువులు వ్యవసాయానికి పనికి రాకుంటే అటువంటి వాటిని వధించాలంటే ముందుగా పశుసంవర్ధక శాఖను సంప్రదించి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందన్నారు. పశువులను వధించాలంటే ఇంటిలో కాకుండా వదశాలలోనే వధించాలన్నారు.జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ద్వారా అన్ని మసీదు కమిటీలకు గోవధ నిషేధం చట్టం గురించి అవగాహన కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అదనపు ఎస్పీ సత్యనారాయణ జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, డిపిఓ అరుణ, జిల్లా రవాణా అధికారి మనీషా తదితర అధికారులు గో సంరక్షణ గో సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఉయ్యూరు: యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం యోగాసనాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో మొదటి రోజు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, రెండవరోజు యోగాసనాల పోటీలు నిర్వహించారు సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానంకు సంబంధించి 18-35 సంవత్సరాల లోపువారికి పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. యోగాసాధకులు జి.కృష్ణ, పీఆర్ ఏఈఈ ఆర్.రాఘవరావు, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ కె. వెంకటేశ్వరరెడ్డి, ఏ పీఎం అమరేశ్వరరావు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సత్యనారాయణ

ప్రజాశక్తి-మొవ్వ: మండల కేంద్రమైన మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డి.సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. ఆయన తణుకు చిట్టూరి ఇందిరయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా కొనసాగుతూ పదోన్నతిపై మొవ్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. ఆయనను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

ఆశా వర్కర్‌కు సన్మానం



ప్రజాశక్తి-ఉయ్యూరు: పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వైద్య సిబ్బందితో పాటు ఆశా వర్కర్ల సేవలు ఎనలేనివని మండల సిఐటియు కార్యదర్శి సజ్జా బాలగంగాధర్ అన్నారు. మంగళవారం ఉయ్యూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్ గా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి పదవీ విరమణ కార్యక్రమంలో భాగంగా ఆయన మాఌడుతూ ఆశా వర్కర్ల వేతనాలు 26 వేలకు పెంచాలని, పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్‌ను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి గోపీచంద్, ఫార్మసిస్ట్ బి. దీక్షిత సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా బదిలీలు

బిసి సంక్షేమ శాఖ డీడీ రమేష్

ప్రజాశక్తి-పామర్రు : అవినీతికి ఆస్కారం లేకుండా బీసీ సంక్షేమ శాఖలో పూర్తి పారదర్శకంగా బదిలీలు చేపడుతున్నట్లు కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, పామర్రు నియోజకవర్గం ఎన్నికల ఎలక్ట్రోల్ అధికారి జి.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ జీవోను అనుసరించి వసతి గహ సంక్షేమ శాఖ అధికారుల బదిలీలకు అర్హత గల వారి వివరాలను గత నెల 30న జిల్లా కలెక్టర్ ఆమోదం కొరకు పంపడం జరిగిందన్నారు. వార్డెన్ల బదిలీలపై ఎలాంటి అవినీతి జరగలేధన్నారు. ఉమ్మడి కష్ణాజిల్లాలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారి అర్హతలను పరిశీలించకునే నిమిత్తమే కార్యాలయానికి కొందరు హాజరయ్యారనే విషయం గ్రహించాలన్నారు. వాస్తవాలు గ్రహించకుండా అపోహలతో ప్రసారమాధ్యమాలు పత్రికల ద్వారా బదిలీల్లో అవినీతి అంటూ అసత్య ప్రచారం చేయడం సరికాదని వివరించారు. అదేవిధంగా కొందరు మహిళా వార్డన్ లపై బెదిరింపులకు పాల్పడుతున్నారనే సమాచారం తన దృష్టికి ఎవరు తీసుకురాలేదని రమేష్ చెప్పారు.

నేడు ఎస్‌పి బాలు జయంతి

ప్రజాశక్తి-పామర్రు: ఈ నెల నాల్గో తేదీ బుధవారం పది గంటలకు బహు కంఠస్వర, గాన గంధర్వ, మధుర గాయకుడు ఎస్పి బాలసుబ్రహ్మణం జయంతి కార్యక్రమం స్థానిక హితం స్కూల్ ఆవరణలో జరుగుతుందని ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో 150 సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయిన సందర్భంగా కళా పీఠం అధ్యక్షుడు కాటూరు వెంకట మురళీకృష్ణను ప్రముఖ వ్యాపారవేత్తలు బొగ్గరపు జాలయ్య, సాయిబాబు, శ్రీనివాస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం ఉపాధ్యక్షుడు పరిస నాంచారయ్య, కార్యదర్శి హేమంతరెడ్డి పాల్గొన్నారు.

ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ

ప్రజాశక్తి-కోడూరు: లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి 23 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 5వ ఉచిత ఆన్లైన్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ దివిసీమ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పూతబోయిన అయ్యప్ప స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థిని, విద్యార్థులు ఇంగ్లీష్ మాట్లాడడం రాక ఉన్నతమైన ఉద్యోగాలు సాధించే నాలెడ్జ ఉండి కూడా ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు. వీటన్నిటిని దష్టిలో పెట్టుకొని మా లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థ తరపున త్వరలో ఉచితంగా ఆన్లైన్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లో నిర్వహించడం జరుగుతుందని, దివిసీమ ప్రాంత ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

నాయకత్వ లక్షణాలపై బాలికలకు అవగాహన

ఉయ్యూరులో...

ప్రజాశక్తి-ఉయ్యూరు: కిశోరి వికాసం వేసవి శిక్షణ తరగతులలో భాగంగా కలవపాముల, బోళ్ళపాడు అంగన్వాడీ కేంద్రాలలో మంగళశారం కౌమార బాలికల నాయకత్వం, సాధికారతపై ఐసీ డీఎస్ సూపర్వైజర్ అవగాహన కల్పించారు. బాలికలకు నాయకత్వం అంటే ఏమిటి, నాయకుల లక్షణాలు, మంచి నాయకులు సాధికారత గురించి సవివరంగా తెలిపారు. బాలికల హక్కుపై పోస్టర్ తయారు చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బోళ్లపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ టి.గంగారత్నం, అంగన్వాడీ వర్కర్ ఇందిర, కలవపాము అంగన్వాడీ వర్కర్ మహాలక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. **కంకిపాడు:** పెనమలూరు మండలం వణుకూరు గోసాల గంగూరు గ్రామాల పరిధిలోని సచివాలయాల అంగన్వాడీ కేంద్రాలలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంపులో భాగంగా కౌమార బాలికల నాయకత్వం, సాధికారిక గురించి ఐసిడిసి సూపర్వైజర్ కే శ్రీలత మాట్లాడుతూ కౌమార సాధికారిక లక్ష్యాలు జీవిత నైపుణ్యాలను అభివద్ధి చేయటం వంటి వాటి గురించి వివరించారు.

కంకిపాడులో...

రేషన్ పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు: మండలంలో వికలాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు డీలర్లు అందజేస్తున్నారని తహసీల్దార్ ఎం.సురేశ్ కుమార్ తెలిపారు. కడవకొల్లు, కాటూరు గ్రామాల్లో రేషన్ షాపులవద్ద సరుకుల పంణి, వద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే సరుకుల పంపిణీని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేర 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారులు, దివ్యాంగులకు ఇంటివద్దనే రేషన్ సరు కులు అందించే ప్రక్రియ విజయవంతంగా జరుగుతుందన్నారు. రెండు రోజుల్లో షుమా రు 30 శాతం మందికి ఇంటివద్దకే బియ్యం, పంచదార అందించారని తెలిపారు. మం గళవారం నాటికి 2817 మంది వృద్ధులు, వికలాంగులు 1250 మందికి ఇంటి వద్దకే సరుకులు అందజేశారని మిగిలిన వారికి ఈనెల 5వ తేదీలోపు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ప్రతి ఇంటిలో విజ్ఞాన దాయకమైన పుస్తకాలు ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రేట్ 2 శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా అమ్మ చెప్పే గోరుముద్దల కథలు చదివించారు. అనంతరం నెంబర్ గేమ్, క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 6 తేదీ ముగింపు రోజున బహుమతులు ప్రధానం చేస్తామని గ్రంథాలయ అధికారిని టి వాణి తెలిపారు. **పామర్రు:** జమీగొల్వేపల్లి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా మంళవారం విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు చేత సామూహిక పఠనా కార్యక్రమం (మాస్ రీడింగ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు వి.నాగసురేష్ మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనకు సరైన మార్గం గ్రంథపఠనం అని, విద్యార్థులు ఎంత ఎక్కువ చదివితే అంత నేర్చుకుంటారని, పుస్తకం ఒక నమ్మకమైన నేస్తమని విద్యార్థులు చిన్ననాటి నుండే గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలన్నారు.ప్రతిరోజు పుస్తక పఠనం ద్వారా విషయపరిజ్ఞానం సామాజిక స్పృహ కలుగుతుందని, గ్రంథాలయాల ఆవశ్యకతను చిన్నారులు తెలుసుకోవాలని అన్నారు. **కంకిపాడు:** కంకిపాడు శాఖ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు కథలు చదివి వినిపించటం మరియు తెలుగు పుస్తకాలు చదివించడం అలాగే విద్యార్థుల విద్యార్థులకు చిత్రలేఖనం మరియు ఇతర ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గడ్డం దీపిక నిర్వహించారని గ్రంథాలయ అధికారి రామకృష్ణ తెలిపారు.

గుడ్లవల్లేరులో క్యారమ్స్ ఆడుతున్న చిన్నారులు

పామర్రులో...

శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎ ంఎల్‌ఎ తాతయ్య

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గత నెల 1 నుంచి కృష్ణా జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపు ఈనెల 1న ముగియడంతో మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. పట్టణంలో జివిజె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో కోచ్ రాజేంద్ర ఈ క్యాంపులో నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు మంగళవారం పార్టిసిపేట్ సర్టిఫికెట్లను ఎంఎల్‌ఎ శ్రీరాం (శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు ప్రాక్టీస్ చేస్తే తప్ప క్రికెట్‌లో రాణించడం సాధ్యం కాదని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. క్రీడల్లో క్రికెట్, ఫుట్ బాల్ లాంటివి ఆడాలంటే చాలా శ్రమతో కూడుకున్న ఆటలని, వీటిలో ప్రతి ఒక్కరూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలంటే ప్రతి రోజు ప్రాక్టీస్ చేయాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నోముల రఘు, కోచ్ రాజేంద్ర, బి.వి సుధీర్ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మహిళలు

ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు : ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని తిరువూరు తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయినా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసంతృప్తిని కలిగించేలా పాలన ఉందన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం అర్హులైన పేద ప్రజలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, నాయకులు చిలుకూరు వెంకటేశ్వరరావు, నాగుల్ మీరా, ఎస్‌కె. సుభాని, పాల్గొన్నారు.

పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రభాకర్

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం, సుబ్బాయిగూడెంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా, పనిచేస్తున్న మద్రి.ప్రభాకర్‌ని, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ పిఆర్‌టియు ఎపి)లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా, నియమించినట్లు, పిఆర్‌టియు ఎపి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిట్టా.కృష్ణయ్య, ఎ.ఎం.గిరిప్రసాద్ రెడ్డి తెలిపారు. పిఆర్‌టియు యూనియన్‌లో కార్యకర్తగా మొదలయిన మద్రి ప్రభాకర్ ప్రస్థానం, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, మండల ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షుడుగా,జిల్లా ఉపాధ్యక్షుడుగా, డిపిఆర్‌టియు, జిల్లా సిపిఎస్ కన్వీనర్‌గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

బ్రమరాంభపురం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రారంభించాలి: కాశీనాథ్

తహశీల్దార్‌కు వినతి

తహశీల్దార్‌కు సమస్యను వివరిస్తున్న కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక 22వ డివిజన్ బ్రమరాంభపురం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆ పార్టీ తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి.కృష్ణ, తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, ఇతర నాయకులను కలుపుకొని కాశీనాథ్ విజయవాడ సెంట్రల్ మండలం తహశీల్దార్ ఎం.వెంకటరమణను మంగళవారం కలిసి సత్వరమే ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ కృష్ణలంక 22వ డివిజన్ బ్రమరాంభపురం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి గత వైసిపి ప్రభుత్వం కాలంలో ఇచ్చిన జీఓ నెంబర్ 107 ప్రకారం సత్వరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి క్షేత్రస్థాయి అధికారులు, ఉద్యోగులను ఆదేశించాలని కోరారు. బి ఫారం పట్టాలను 1996లో అప్పటి టిడిపి ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. జీఓ అమలుకు మరో పోరాటం చేయకుండా జిల్లా, మండల స్థాయి అధికారులు బ్రమరాంభపురం ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తహశీల్దార్ సమాధానమిస్తూ జీఓ 107 అమలు చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను వీలయినంత త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్రమరాంభపురం ఇళ్ల పట్టాలరిజిస్ట్రేషన్ పూర్తవుతుందని తహశీల్దార్ హామీనిచ్చినట్లు కాశీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల లక్ష్మణరావు, వాజ శ్రీనివాసరావు, పి.కొండ, కె.ఆనంద్, ఎస్.బాపనయ్య, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

చెస్‌లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి ఎంచుకుని మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఫిడే ఇన్‌స్ట్రక్టర్ వై. వి.కె.చక్రవర్తి అన్నారు. ఎపి చెస్ అసోసియేషన్, కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్తంగా జరుగుతున్న చెస్ ఇన్ స్కూల్స్‌నింగ్ ప్రోగ్రామ్ మంగళవారం రెండోరోజు ఉత్సాహభరితంగా జరిగిందన్నారు. రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో 30 మందికిపైగా క్రీడాకారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ చెస్ క్రీడ కష్టమని అనుకుంటారని వాస్తవానికి చెస్‌లో రాణించినవారు మంచి క్రీడాకారులుగా ఎదిగొచ్చని అన్నారు. విజయవాడ నుండి ఎంతో మంది చెస్ క్రీడాకారులు రాణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తితో పాటు అజీజ్ చెస్‌లో మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మేజర్ కె.ఆర్.శేషాద్రి రావు, స్కూల్ సిఇఒ కొడాలి జాహ్నవి, ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ ఎస్.ఆర్.ఆర్. చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ పి.రేణుక, ఆంధ్రా చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ఎం.ఫణి కుమార్ పాల్గొన్నారు.

రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ

విత్తనాలు అందజేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జగ్గయ్యపేట మండలంలోని రైతులకు 50శాతం రాయితీపైన పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, పిల్లిపెసర విత్తనాలను మంగళవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ మండలానికి జీలుగ 130 క్వింటాలు, పిల్లిపెసర 50 క్వింటాలు జీలుగ 4 కేజీ, జనుము 4కేజీ, పిల్లిపెసర 2 కె జి 5 వెంట పంపిణీ రావడం జరిగిందని, సబ్సిడీ వివరాలు జీలుగ క్వింటాలుకి రూ.6150, పిల్లిపెసర రూ.9వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వారు పిఎండి ఎస్ కిట్స్‌ని కూడా రైతులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పచ్చి రొట్ట పైరు వేసి 50శాతం పూత దశలో నేలలో కలియదున్నటం వల్ల నేల సారం పెరిగి భూమిలో నత్రజని శాతం పెరుగుతుందని తెలిపారు. రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయంపై అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కట్టా నరసింహారావు, మైనేని రాధాకష్ణ, యానాల గోపి, కానూరి కిషోర్, తోట నాగమల్లేశ్వరరావు, ఎ డి ఎ భవాని, ఎఒ వరలక్ష్మి, ఎఇఒలు, ఆర్‌ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో తనిఖీలు

వివరాలడుగుతున్న ఎంఆర్‌ఒ మానస

ప్రజాశక్తి - కంచికచర్ల : రేషన్ పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడ కుండా పారదర్శ కంగా వ్యవహరించాలని కంచిక చర్ల తహశీల్దార్ వేమూరి మానస సూచించారు. కంచికచర్ల మండలం పరిటాలలో మంగళ వారం రేషన్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. లబ్ధిదారులకు రేషన్ పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డుదారులకు అన్ని రకాల నిత్యావసర వస్తువులు అందించాలన్నారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్లకు వెళ్లి రేషన్ అందించాలని సూచించారు. రేషన్ పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విజయవాడ : ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా తన తల్లిదండ్రులు నాగుమోతు వెంకటేశ్వరరావు, సీతారావమ్మ జ్ఞాపకార్థం ఆంధ్రామోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ("అమ్మ") హాలులో మంగళవారం చలివేంద్రం ఏర్పాటుచేసి పాదచారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, నాగుమోతు రాజా తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు, కందులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు వ్యవసాయ పరిశోధన స్థానంలో వరి విత్తనాలు బి.పి.టి 5204 (పునాది విత్తనం) అమ్మకానికి సిద్ధంగా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.కృష్ణంరాజు తెలిపారు. 25 కిలోల ధాన్యం బస్తా రూ.1175లు కావలసిన రైతు సోదరులు ఆధార్ కార్డుతో పని వేళలలో సంప్రదించి పొందొచ్చని తెలిపారు. కందులు ఎల్.ఆర్.జి 52 (అమరావతి) రకం ధ్రువీకరించిన విత్తనం అమ్మకానికి ఉందన్నారు. కిలో కందులు ధర రూ.140లు అని తెలిపారు.

వృద్ధులకు ఇంటివద్ద రేషన్ పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలం, రెడ్డిగూడెం గ్రామంలో చౌక ధరల దుకాణం నెం.10 లోని 65 సంవత్సరాలు పైబడిన చాట్ల పెద్ద సామేలు, చాట్ల చిట్టెమ్మ, చింతిరాల రాహేలు, కలపాల మరియమ్మ (వికలాంగురాలు)కు వారి ఇంటివద్దనే బియ్యం, ఇతర సరుకులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెడ్డిగూడెం తహశీల్దార్ జె.సుశీలా దేవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, విఆర్‌ఒ జానీసాహెబ్, రేషను డీలరు మాతంగి బాబూరావు, కార్డ్ దారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు రాంప్రదీప్‌కు బదిలీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండల పరిధిలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్ తాజాగా జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో ఎ.కొండూరు మండలం, కోడూరులోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా బదిలీపై వెళ్లారు. గతంలో ఆయన పనిచేసిన ఆర్లపాడు హైస్కూల్‌కు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేశారు. గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన స్థల సేకరణ, నూతన భవనాల నిర్మాణానికి నిధుల మంజూరుకు విశేష కృషి చేశారు. గానుగపాడు గ్రామాన్ని దత్తత తీసుకొని పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులకు అవసరమైన మెటీరియల్ పంపిణీ చేయడం, స్పోకెన్ ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

మసుల బీచ్ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు : కొల్లు

గుర్రంపై తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఈ నెల 5వ తేదీ నుండి మసుల బీచ్ ఉత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, స్థానిక ప్రముఖులతో కలిసి మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్‌ను సందర్శించారు. సముద్ర తీరాన మంత్రి ఆర్టీసీ చైర్మన్ తో కలిసి గుర్రపు స్వారి చేశాక సముద్రంలో పడవ నడిపి అందరిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు మసుల ఫెస్ట్ పేరుతో మంగినపూడి బీచ్ ఉత్సవాలను అత్యంత వైభవ వేదంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలతో ప్రారంభమై మంగినపూడి బీచ్ ఎంతో అభివద్ధి చెంది ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోనుందన్నారు. పర్యాటకులు సముద్ర తీరానికి విచ్చేసి కొంత సమయం కాలక్షేపంగా గడిపి వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని బీచ్లలో కన్నా మంగినపూడి బీచ్ ఎంతో సురక్షితమైనదని పర్యావరణ పరంగా కూడా చాలా ఆహ్లాదకరంగా ఉందన్నారు. 2018లోనే 10 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఈ బీచ్ ప్రాంతాన్ని అభివద్ధి పరిచామన్నారు.ఆ తదుపరి వచ్చిన ప్రభుత్వ హాయంలో బీచ్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. బీచ్‌కు తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇందులో భాగంగానే మసుల బీచ్ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడలను కూడా ఇక్కడ నిర్వహిస్తున్నామన్నారు. బీచ్ కబడ్డీ, కయా కింగ్, వాలీబాల్ వంటి పోటీలలో 29 రాష్ట్రాల నుంచి స్త్రీ పురుష క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. పిల్లల వినోదం కోసం కొలంబస్, జెయింట్ వీల్, బ్రేక్ డాన్స్ వంటి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సాహస క్రీడల్లో భాగంగా హెలి రైడింగు, ప్యారా గ్లైడింగ్ బోటింగు వంటి ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు .భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కలంకారి, వంటి వస్తువులు, దుస్తులతో పాటు దేశంలోని ప్రముఖ ప్రాంతాల వస్తువుల ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోని పలు ప్రాంతాల ఆహారపు అలవాట్లకు తగ్గట్టుగా వివిధ రకాల రుచులతో వంటకాలను ఏడు జోన్లుగా విభజించి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవిగాక వివిధ రకాల చేపలు, తాబేలు, శంఖము, ఆక్టోపస్ తదితర సముద్ర జీవుల ఆకతులతో ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా 80 అడుగుల అమరావతి ఐకానిక్ నిర్మాణం అసెంబ్లీ టవర్‌ను, 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఈ నెల 5వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 2018లో బీచ్ ఉత్సవాలను నిర్వహించినప్పుడు రాకపోకులకు కొంత ఇబ్బంది కలిగిందని ఈసారి అలా కాకుండా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సంయుక్తంగా అంచనా వేస్తూ పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ పర్యటనలో మెప్మా పీడీ, ఉత్సవాల సంపూర్ణ పర్యవేక్షణ అధికారి సాయిబాబు, డిఎస్‌డిఓ ఝాన్సీ లక్ష్మి, తహసీల్దారు హరినాథ్, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, గోపు సత్యనారాయణ, కుంచె దుర్గాప్రసాద్, రొండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలింపు విషయం తెలియదు : కాసులు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం తెంపల్లి గ్రామంలోని చెరువులో మట్టి తవ్వకాల సంగతి తనకు తెలియదని తుమ్మల చెరువు సంఘం అధ్యక్షులు కాసులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చెరువులో మట్టి తవ్వుతున్న విషయం తనకు ఎవరూ చెప్పలేదన్నారు. గ్రామంలోని టిడిపి నాయకులు ఆ వ్యవహారం చూసుకుంటున్నారని రైతుల ద్వారా తనకు తెలిసిందన్నారు. గత కొన్ని ఏళ్లుగా వేసవికాలం వస్తే చెరువులో మట్టిని అప్పుడున్న అధికార పార్టీ వారు తవ్వేస్తున్నారు. ప్రస్తుతం ఎండలు కాస్తున్నాయని, నీరు లేని ప్రాంతంలో తవ్వకాలు చేసి బయటకు తరలిస్తున్నట్లుగా గ్రామంలోని రైతుల ద్వారా తన దృష్టికి వచ్చిందన్నారు. చెరువులో మట్టి అమ్ముకుంటున్నా చెరువు అభివృద్ధికి ఏ విధమైన డబ్బులు కట్టడం లేదన్నారు. గ్రామంలోని టిడిపి నాయకులు ఇద్దరు తన వద్దకు వచ్చి ఆధార్ కార్డు అడిగి తీసుకువెళ్లారని అది తప్ప చెరువులో మట్టి అమ్ముతున్న విషయం తనకు తెలియదన్నారు. మల్లాయ చెరువు వాగును పూడ్చివేయడం సరికాదన్నారు. చెరువులోని మట్టి వీరపనేని గూడెం గ్రామ పరిధిలోని వెంచర్లల్లోకి, బట్టీల్లోకి వెళుతుందని గ్రామస్తులు చెబుతున్నారన్నారు. ఈ విషయాలను రెవెన్యూ అధికారులు పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం

ఈ నెల 13వ తేదీన పునీత అంతోని పండుగ మహోత్సవం సందర్భంగా మంగళవారం కరపత్రాన్ని కేసరపల్లి విచారణ కర్తలు రెవ.ఫాదర్ నూతలపాటి కిషోర్ విడుదల చేశారు. ఈ నెల 4 నుండి 12వ తేదీ వరకు నవదిన ప్రార్థనలు సమర్పిస్తామన్నారు. మొదటి రోజు నవదిన ప్రార్థనలు విజయవాడ మేత్రాసన సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవ.ఫాదర్ తోట సునీల్ ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

కళాంజలి హైస్కూల్‌కు ఉత్తమ ఫలితాలు

దిలీప్‌కుమార్

లక్ష్మీదుర్గ

సాయి లలితేష్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: విద్యారంగంలో రెండు దశాబ్దాల సుదీర్ఘ అనుభవంతో పెడన పట్టణంలో కళాంజలి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పాఠశాల వ్యవస్థాపకులు కె.దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. 2025 ఎస్ఎస్సి ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు 87 శాతం విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలలో చదువుకున్న కే లక్ష్మీ దుర్గ 563 మార్కులతో ప్రథమ స్థానం, సాయి లలితేష్ 558 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. విశాలమైన తరగతి గదులు, అనువజ్ఞులైన ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణలో విద్యార్థులను చదువుతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలు వ్యక్తిత్వ వికాసం నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక తరగతులు నిర్వహించి శిక్షణ ఇస్తామన్నారు. శారీరక మానసిక వికాసానికి క్రీడలు వ్యాయామం పట్ల విద్యార్థులు ఆసక్తి కనబరిచేలా సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. పెడన పట్టణానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ చిన్నారులకు విద్యాబోధనకు మొదటి ఎంపికగా కళాంజలి హై స్కూల్‌కు ప్రాధాన్యత ఇస్తారని స్థానికులు పేర్కొనడం విశేషం. ఈ పాఠశాలలో నర్సరీ నుండి పదో తరగతి వరకు తెలుగు ఇంగ్లీష్ మాధ్యమాలలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు.

భూసార పరీక్ష చేయించుకోవాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల: రైతులందరూ భూసార పరీక్ష చేయించుకోవాలని, ఆధునిక సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేయాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మంగళవారం మండలంలోని తాడంకి చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంకపల్లి, చోరగుడి, కృష్ణాపురం గ్రామాల్లో ఆయిల్ ఫామ్ చెట్లు సబ్సిడీపై పెంచుతున్నారని తెలిపారు. మండలంలోని లంకపల్లి, తాడంకి, కృష్ణాపురం అన్ని గ్రామాల రైతులు రైతు సేవా కేంద్రం నుండి రాయితీపై విత్తనాలు, పురుగుమందులు తీసుకోవాలని అన్నారు. భూసార పరీక్షలు మట్టి నమూనా తీసుకొని చేయించుకోవాలని సుధారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జక్కా శ్రీనివాసరావు, కొలిపర బాబు, తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, కార్యదర్శి భవాని పాల్గొన్నారు.

వర్లపై ఆరోపణలు తగవు : నరేష్

ప్రజాశక్తి-పామర్రు: పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాపై మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ అన్నారు. మంగళవారం జనసేన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నరేష్ మాట్లాడుతూ అనిల్ కుమార్ తన పత్రిక సమావేశంలో కొమరవోలు షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాన్ని ఆరు లక్షలకి వర్ల కుమార్ రాజా అమ్ముకున్నారని అనడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి ఉద్యోగం కూటమిలో భాగమైన జనసేన పార్టీ కార్యకర్త ,బీసీ కులానికి చెందిన వేములమడ మణికంఠ అనే వ్యక్తికి ఇప్పించడం జరిగిందన్నారు. అనిల్ కుమార్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. ముఖ్యంగా మట్టి, ఇసుక అమ్ముకుని కోట్లాది రూపాయల సంపాదించినట్లు అభియోగాలు ఉన్నాయన్నారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు స్థానిక లయన్స్ సేవా భవనంలో ఈ నెల 4 తేదీ బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసే ఈ శిబిరంలో రక్తదానం చేసే దాతలు ఉదయం తొమ్మిది గంటల నుండి పాల్గొనాలని ఆమె కోరారు.

జూనియర్ కళాశాలకు గుర్తింపు తీసుకురండి : వర్ల

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలను విలువలతో కూడిన కళాశాలగా నడిపిస్తూ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవాలని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సూచించారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ మంగళవారం అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో కలిసి పామర్రు కార్యాలయంలో శాసనసభ్యుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గుర్తింపు పొందిన ప్రభుత్వ కళాశాలలో మొవ్వ ప్రథమ స్థానంలో నిలుస్తోందని, ఫలితాలు గతంలో మాదిరిగా రాష్ట్రస్థాయికి ఎదిగటానికి మరింత పట్టుదలతో కృషి చేయాలని అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.శ్రీనివాసరావు, ఎ.వాసు బాబు, ఆనంద్ నారాయణ, ఆర్.విజయభేరి, మోహన్, కళాశాల పర్యవేక్షకులు ఐ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌లో చైతన్య ప్రతిభ

ప్రజాశక్తి-నందివాడ: జేఈఈ అడ్వాన్స్ ప్రవేశ పరీక్షలో మండల ప్రజా పరిషత్ ఆఫీస్‌లో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్. శ్రీనివాసరావు, శివజ్యోతి కుమారుడు సిహెచ్ చైతన్య ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 233వ ర్యాంకు, అలాగే ఆల్ ఇండియా ఓపెన్ ఓబిసి కేటగిరిలో 34వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎంపీడీవో మల్లీశ్వరి, మండల ప్రజా పరిషత్ సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

యుజి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబంధించి యూజి రెండవ, నాల్గవ సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.రాంజీ విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీర బ్రహ్మాచారి తెలిపారు. 5,822 మంది రెగ్యులర్ విద్యార్థులు నాల్గో సెమిస్టర్ పరీక్షలు రాయగా 2,935 మంది (50.41 శాతం) ఉత్తీర్ణత సాధించారు. 6,765 మంది రెగ్యు లర్ విద్యార్థులు రెండో సెమిస్టర్ పరీక్షలు రాయగా 2,787 మంది (41.20 శాతం) ఉత్తీర్ణత సాధించారని పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వి.బ్రహ్మాచారి తెలిపారు. పున:మూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకునేవారు ఈ నెల 16 వరకు వెబ్సైట్‌లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాలను www.kru.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

ద్రాక్ష రసం పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ పోలీసు పెట్రోల్ బంకు వద్ద ఆకూరి శ్వేత ఏర్పాటు చేసిన చలివేంద్రం మంగళవారం 75వ రోజుకు చేరుకోవడంతో ద్రాక్ష రసం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తి నిజం చేస్తూ ఆకూరి శ్వేత చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు మజ్జిగ, శీతల పానీయాలతో పాటు తాగునీరు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పలనియప్ప రెడ్డి కోటి, యడ్లపల్లీ తిరు నాగగణేశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పుస్తక పఠనం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు పుస్తక పఠనం చేయించి నీతికథలు చెప్పించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ వెల్వడం ఉపాధ్యాయులు జెడ్ నరసింహారెడ్డి ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కూలింగ్ వాటర్ ఫిల్టర్ బహూకరణ

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయాలకు పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆవుల రాంబాబు సొంతంగా తొమ్మిది వేల రూపాయలు విలువచేసే వోల్టాస్ కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను ఎంఇఒ రవీందర్‌కు అందజేశారు. దీనిని ఎంఇఒ రవీంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఆర్‌టియు నాయకులు షేక్ నజీర్, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

పాడి రైతులకు దాణా పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలో గల పశు వైద్యశాలలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీ మీద సమీకృత దాణాను మంగళవారం పంపిణీ చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాసరావు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు యండి అప్సర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ బి.స్వాతిలయ మాట్లాడుతూ పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. పశువులకు వ్యాధులు రాకుండా, గొర్రెలకు నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు చేస్తున్నామని వివరించారు. నట్టల నివారణకు అవసరమైన మందులు పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకయ్య నాయుడు కుమ్మరి శ్రీనివాస్, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై సోలార్ ఫెన్సింగ్ అందించాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : కోతుల నుండి పంటలను రక్షించేందుకు సబ్సిడీపై రైతులందరికీ సోలార్ ఫెన్సింగ్ అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవరెడ్డి, కష్టారెడ్డి కోరారు. రెడ్డిగూడెం అమర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో

రైతులు వేసే పంటకు కోతుల వల్ల ఇబ్బందులు ఎదురౌతున్నాయని, కోతుల బారినుండి పంటలకు రక్షణగా సోలార్ ఫెన్సింగ్ వేసుకునేందుకు 60శాతం సబ్సిడీతో ఎస్‌సి రైతులకు 90 శాతం రాయితీతో సోలార్ ఫెన్సింగ్ అందజేయాలని వారు కోరారు. పంటలనే కాకుండా, పశువుల కోసం వేసుకునే పచ్చగడ్డిని కూడా కోతులు పాడు చేస్తున్నాయని రక్షణ కల్పించాలని కోరారు.

కంచికచర్ల గ్రంథాలయంలో యోగాసనాలు చేస్తున్న చిన్నారులు

రెడ్డిగూడెంలో యోగాసనాలు చేస్తున్న ఉద్యోగ సిబ్బంది

కార్యాలయాల్లో యోగాసనాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన కేంద్రం కొనసాగుతోంది. అందులో భాగంగా మంగళవారం యోగాంధ్ర సందర్భంగా కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి యోగా పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. కొన్ని ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ, లక్ష్మీ కుమారి పరిటాల ఆయుర్వేద డాక్టర్, గ్రంథాలయ అధికారి రామ చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం మండలంలోని అన్ని సచివాలయాల్లో యోగాంధ్రపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వెల్నెస్ సెంటర్లో పనిచేస్తున్న సిహెచ్‌ఒలు, మాస్టర్ ట్రైనీలుగా సచివాలయంలో ఉన్న సచివాలయ సిబ్బందికి, గ్రామస్తులకు యోగాపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీ వర్కర్లు, వెలుగు విఒలు, ఉపాధి హామీ పథకం కార్మికులు, గ్రామస్తులు పాల్గొంటున్నారు.

ఉపాధి కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో జుజ్జూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు దట్టమైన కంప పొదలను తొలగించాలని పనికి కేటాయించడంతో సరైన పనిముట్లు వారి దగ్గర లేకపోవడం వల్ల ప్రభుత్వం నుండి ఇవ్వవలసిన పలుగు, పార గొడ్డలి తాగునీరు ప్రాథమిక వైద్యానికి మెడికల్ కిట్లు పని ప్రదేశంలో టెంట్లు మొదలగు మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడంతో పని ప్రదేశంలో నిరసన తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు 12 వారాల నుండి రావాల్సిన బకాయిలు మంజూరు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, కనీస వేతనం రూ.600 లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగళపూడి సుందరరావు, ఉపాధి హామీ కూలీలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

నందిగామలో రెండు చోట్ల అగ్ని ప్రమాదం

బాధితులను పరామర్శించిన ఎంఎల్ఎ సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ యాదవ బజార్ రోడ్డులో ఉన్న ఓ పాత ఇనుప సామాన్ల షాపులో మంగళవారం తెల్లవారు ఝామున భారీ అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి స్క్రాప్ మొత్తం దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాద సమయంలో షాపులో ఉన్న వారంతా బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పింది. సుమారు పది లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇనుప సామాను పూర్తిగా దగ్ధమైంది. నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నందిగామ పట్టణం 6వ వార్డు ప్రభుత్వాస్పత్రి రోడ్డులో సోమవారం తెల్లవారుజామున అగ్ని

ప్రమాదంలో కూలిన గృహం

దగ్ధమైన ఇనుప సామాన్ల షాపు

ప్రమాదం సంభవించిన తమ్మిశెట్టి ఎలమందయ్య స్వగృహాన్ని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నాయకులు అధికారులతో కలిసి సందర్శించారు. బాధితులు తమ్మిశెట్టి ఎలమందయ్యా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి అగ్నిమాపక, రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. తక్షణమే సమన్వయంతో అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పరికరాలు, వస్తువులు, ఇంటి సామాగ్రి తాలూకా అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. టిడిపి నాయకులు న్యాయవాది షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలివ్వాలి : కమల

ప్రజాశక్తి - కంచికచర్ల : ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ కంచికచర్ల మండల మహాసభ మంగళవారం జరిగింది. ఈ మహాసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ.కమల మాట్లాడుతూ ఆశాలను రెగ్యులరైజ్ చెయ్యాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, పెన్షన్ ఇవ్వాలని, కార్మికులుగా గుర్తించాలని, ఒప్పంద జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. 44 లేబర్ కోడ్లను కేవలం నాలుగు కోడ్లుగా తీసుకురావడం, కార్మికుల మెడకు ఉరితాడు అని అన్నారు. ఈ కోడ్లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా వచ్చే నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కంచికచర్ల పిహెచ్‌సిలో ఎనిమిది మందితో నూతన కమిటీ ఏర్పాటైంది. అధ్యక్ష, కార్యదర్శులుగా కె.గోవిందమ్మ, సి.హెచ్.కరుణ, కోశాధికారి - జె. మల్లేశ్వరి, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెండ్యాల పి.హెచ్.సి నూతన కమిటీ ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శులుగా పి.రోజ్ మేరీ, యు.నాగమణి, కోశాధికారి - ఎం.జమలేశ్వరి, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు పి.పుల్లమ్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాసభకు హాజరైన కమల, ఆశాలు

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - మైలవరం : విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా బుధవారం మైలవరం మండలంలోని పుల్లూరు, చంద్రాల విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయా సబ్‌స్టేషన్ల ఎఇలు గార్లపాటి రమేష్ బాబు, సిహెచ్.రామ్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, చంద్రాల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రమాదానికి గురైన కారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కిలేశపురం గ్రామం వద్ద హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం బాపట్ల మండలం, గుడిపూడి గ్రామానికి చెందిన కుటుంబం కారులో మంగళవారం విజయవాడ నుండి పెనుగంచిప్రోలు వెళ్తుండగా, లారీ వెనక వైపు నుంచి కారు ఢీకొనడంతో వెంపరాల. ఆంజనేయులు (40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై ఇబ్రహీంపట్నం పోలీసులు విచారణ చేస్తున్నారు.

మాక్స్ ఫ్యాషన్ ట్రాపికల్ కలెక్షన్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మాక్స్ ఫ్యాషన్ లేటెస్ట్ కలెక్షన్‌ను పిల్లలు, టీన్స్ అండ్ యువత కోసం ఆవిష్కరించిందని డీప్సీ కస్యూమర్ ప్రోడక్ట్ డైరెక్టర్ ప్రియా నిజారా, మాక్స్ ఫ్యాషన్ డిప్యూటీ సిఇఒ సుమిత్ చంద్నా చెప్పారు. నగరంలోని మ్యాక్స్ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ఉత్తేజకరమైన కొత్త కలెక్షన్ ట్రాపికల్ ఛార్మ్స్, ఐల్యాండ్ స్పిరిట్‌ను ఆవిష్కరిస్తుందన్నారు. ఇది అభిమానులకు లేటెస్ట్, ఉల్లాసభరితమైన స్టైల్స్‌ని అందిస్తుందన్నారు. ట్రెండీనీ అందరూ చాలా హ్యాపీగా యాక్సెస్ చేయగల దుస్తులకు ప్రసిద్ధి చెందింది ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్ మాక్స్ ఉత్సాహభరితమైన కలెక్షన్ ఇదన్నారు. ఉత్సాహభరితమైన ప్రింట్లు, నారింజ, బ్రీజీ బ్లూస్, రిఫ్రెషింగ్ గ్రీన్స్, కలలు కనే పాస్టెల్‌ల ప్రకాశవంతమైన వేసవి పాలెట్‌తో పాటు ఎన్నో కలెక్షన్స్ ఉందన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న బుద్ధప్రసాద్

హాస్టళ్ల అభివృద్ధిపై జాప్యం వద్దు : మండలి

ప్రజాశక్తి-మోపిదేవి: సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి పనులు ఈ నెల పదో తేదీలోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం మోపిదేవిలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్, బీసీ ఆశ్రమ పాఠశాలల్లో చేపట్టిన పనుల పురోగతిని ఎమ్మెల్యే పరిశీలించారు. బాలికల వసతి గృహంలో చేపట్టిన డైనింగ్ కం లివింగ్ రూమ్ నిర్మాణం శ్లాబు దశలోనే ఉండటంతో ఏపీ విద్యా సంక్షేమ మౌళిక వసతుల కార్పొరేషన్ (ఏపీ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - ఏపీఈడబ్ల్యుఐడీసీ) ఏఈ రాజేష్ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలో వంట గది అభివృద్ధి పని ఇప్పటికీ ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి పది రోజులే ఉన్నా పనుల్లో నెలకొన్న ఈ జాప్యాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల మరమ్మతులకు జిల్లా కలెక్టర్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ నుంచి రూ.1.46 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. తద్వారా వసతి గృహాల భవనాల శ్లాబ్ రిపేర్లు, విద్యుత్, నీటి సదుపాయాల పునరుద్ధరణ, పెయింటింగ్, మరుగుదొడ్ల మరమ్మతులు, అదనపు గదుల నిర్మాణం తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఈ పనులన్నీ పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఎఎన్ఎంలు

ఎఎన్ఎంల నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో గ్రేడ్ 3, సచివాలయ ఏఎన్ఎం నుండి ఎంపిహెచ్ఎ (ఎఫ్) ఉద్యోగోన్నతులు పొందిన వారికి వెంటనే ఉద్యోగోన్నతుల ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని పలువురు ఏఎన్ఎంలు మంగళవారం రాత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. పదోన్నతుల కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తి చేసి 40 రోజులు పూర్తి అయినప్పటికీ నేటికీ ఉత్తర్వులు ఇవ్వకపోవడం పట్ల ఏ ఎన్ ఎం లు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఉద్యోగోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ మాకు న్యాయం జరగడం లేదన్నారు.ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ప్రక్రియ పూర్తి అయ్యిందని ఆలస్యం అయ్యే కొద్ది సినియార్టీలో వెనుకబడి పోతామని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి వెంటనే అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

5న పెడనలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు పెడన లోని ఎస్.బి.ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి కె.బాలాజీ ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, జాన్సర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ లిమిటెడ్, మెడ్ఫస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, క్వెస్ కార్ప్ లిమిటెడ్, పేటిఎమ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ గ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి మరియు పీజీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, జూన్ 5న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమెలతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 88977 72488, 99664 89796, 99895 19495 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

కౌన్సెలింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి : బాబ్జీ

ప్రజాశక్తి-గుడివాడ : ఇంజనీరింగ్ కోర్సులలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్‌లతో పాటుగా ప్రస్తుతం అడ్వాన్స్ కోర్సులైన డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర అవకాశాలను ప్రతి విద్యార్థి అందిపుచ్చుకోవాలని అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) అన్నారు. మంగళవారం స్థానిక గౌరీశంకరపురంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ అడ్మిషన్స్, కౌన్సెలింగ్ సెంటర్‌ను పిన్నమనేని బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీ రాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కాలేజీ అడ్మిషన్స్, కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విజయవాడ వన్‌టౌన్‌లో శ్రీ కన్యకా పరమేశ్వరి విస్సంశెట్టి వెంకటరత్నం, హిందూ హై స్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలోని గ్రేడ్ సాధించి, ఎంతోమంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసిందన్నారు. అద్భుతమైన ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్న ప్రముఖ ఇంజనీరింగ్ విద్యాసంస్థ గుడివాడ పరిసర ప్రాంతంలో ఇంజనీరింగ్ కాలేజీలలో చేరబోయే విద్యార్థుల కోసం ఇంజనీరింగ్‌లో గల వివిధ బ్రాంచీలను సమాచారం, ఉపాధి అవకాశాలు, మార్గదర్శకత అందించేందుకు గుడివాడలో ప్రతి విద్యార్థి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ డాక్టర్ సి.ఎ. చిట్టూరి అమరసుధీర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న బాబ్జీ

కారుణ్య నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు 10 మందికి కారుణ్య నియామకాల పత్రాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల్లో 8 మందికి జూనియర్ అసిస్టెంట్, ఇద్దరికి ఆఫీస్ సభార్డినేట్‌ల కింద ఉత్తర్వులు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా అంకితభావంతో అప్పగించిన విధులు నిర్వర్తించి, తాము పనిచేస్తున్న శాఖలో అధికారుల మన్ననలు పొందాలని కారుణ్య నియామకాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సి హెచ్ వీరాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఈ నెల 4వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11 కేవీ కవుతరం సబ్ స్టేషన్ పరిధిలోని డోకిప్రరు ఫీడర్ పరిధిలోని డోకిప్రరు పసుమొట్లపాలెం, పెసరమిల్లి వెణుతురుమిల్లి, లంక దొడ్డి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు గుడివాడ డివిజన్ ఇఇ జిబి శ్రీనివాసరావు తెలిపారు. ఆ గ్రామాలలోని విద్యుత్ లైన్ల దగ్గరలో గల చెట్లను తొలగించే నిమిత్త విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఉంగుటూరు: నందమూరు సబ్ స్టేషన్ ఏరియాలో ఉంగుటూరు సెక్షన్ పరిధిలో నందమూరు ఫీడర్ లైన్ల మరమ్మతుల నిమిత్తం నందమూరు, చికినాల, బొకినాల, ఇందుపల్లి, మధిరపాడు, చాగంటిపాడు, వేమండ, గ్రామాలలో ఉదయం 7 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాసరావు తెలిపారు.

మొబైల్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-బంటుమిల్లి: కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెం గ్రామంలో ఆధునిక మొబైల్ ల్యాబ్ సేవలను స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్‌తో కలిసి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ప్రారంభించారు. చిన్నగొల్లపాలెం గ్రామంలోని మహిళల్లో క్యాన్సర్ దశ్య ముందు జాగ్రత్త గా వారి వద్దకే వెళ్లి స్క్రీనింగ్ చేసేందుకు అవసరమైన ఒక అధునాతన మొబైల్ ల్యాబ్ ను చిన్నగొల్లపాలెం ప్రాంతంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి సహకారంతో స్థానిక భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్ వారి సి.ఎస్.ఆర్ నిధులు మరియు ఎంపిల్యాడ్స్ నిధులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనుల పరిశీలన

ప్రజాశక్తి-పామర్రు: మండల పరిధి కొమరవోలులో మేజర్ డ్రెయిన్ వద్ద పూడికతీత పనులను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు పూడిక సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. రైతుల సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటానని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల హరిబాబు, కాటూరి శ్రీనివాసరావు పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై దృష్టి పెట్టాలి : రాము

ప్రజాశక్తి-గుడివాడ: విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడితే సహించేది లేదని, సమస్యల పరిష్కారం పై విద్యుత్ అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయ ప్రజా వేదికలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ కోతలు, టిడ్కో కాలనీలో విద్యుత్ సమస్యలు, నియోజకవర్గంలోని సమస్యలపై ప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన వివరణపై ఎమ్మెల్యే రాము అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ పనితీరు అధ్వాన్నంగా ఉందని, ఇకనుంచైనా తీరు మార్చుకోవాలని, సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ డిఇ జివి శ్రీనివాసరావు, ఏడీఈలు కే.వర్మ, పి.కిరణ్‌బాబు, ఏ.ఈలు సూర్యప్రకాష్, బ్రహ్మానందం, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగప్రసాద్, విద్యుత్ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న రాము

పోలీస్, ఓఎన్‌జిసి మధ్య సమన్వయం అవసరం : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పోలీస్ , ఓఎన్‌జిసి శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. పోలీస్ శాఖ, ఓఎన్‌జిసి మొదటి భద్రతా సమన్వయ సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ మరియు స్థానిక పోలీస్ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంకోసం ఇటువంటి సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఓఎన్‌జిసి నిర్వహిస్తున్న కార్యకలాపాల భద్రత, సాంకేతిక

సహకారం, ఆస్తుల రక్షణ, సమాచార వ్యవస్థ బలోపేతం మరియు అత్యవసర పరిస్థితుల్లో పరస్పర సహకారం గురించి చర్చించడం జరిగిందన్నారు. రెండు సంస్థలు పరస్పర సహకారాన్ని కొనసాగిస్తూ, భద్రతా పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని, పోలీస్ శాఖ తరపు నుండి ఏ సహాయమైనా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు , అడిషనల్ ఎస్పీ ఏఆర్ సత్యనారాయణ, డీఎస్పీలు సి హెచ్ రాజా, టి.విద్యశ్రీ, రాజమండ్రి, కృష్ణాజిల్లా ఓఎన్‌జిసి ఉన్నతాధికారులు చీఫ్ సెక్యూరిటీ మేనేజర్ లెఫ్టినెంట్ కల్నల్ కుల్దీప్ సింగ్, సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, టి.శశి, శివకుమార్, ధనుంజయ్ కుమార్, మహేష్, కిషోర్ డోలా పాల్గొన్నారు.

నగరంలో బద్మాషులు బృందం సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో బద్మాషులు చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈ నెల 6న విడుదల కానున్న తమ చిత్రాన్ని ప్రేక్షకులు తప్పక వీక్షించి విజయవంతం చేయాలని చిత్ర నటీనటులు కోరారు. మొగల్రాజపురంలోని హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర నటీనటులు విద్యాసాగర్ దీక్ష మాట్లాడుతూ పూర్తిస్థాయి గ్రామీణ నేపథ్యంలో బద్మాషులు చిత్రాన్ని నిర్మించాలని ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని అన్నారు. దర్శకుడు శంకర్ చేకూరి నూతన నటీనటులతో ఈ చిత్రాన్ని అద్భుతంగా తీశారన్నారు. ఈ చిత్రానికి ప్రముఖ టెక్నీషియన్స్ పనిచేశారని ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు మనసుకు హత్తుకునేలా చిత్రీకరించారన్నారు. అనంతరం దర్శకుడు శంకర్ చేకూరి మాట్లాడుతూ బద్మాషులు చిత్రం టైటిల్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. చిత్రంలో కామెడీ ప్రేమ సన్నివేశాలు కడుపుబ్బ నవ్వించేలా ఉంటాయన్నారు.

విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్

ఈత పోటీల విజేతలకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : హైదరాబాద్ నల్లచెర్లలో ఎపిస్టెమో వికాస్ లీడర్ షిప్ స్కూల్ వారు అండర్ 16 వరకు నిర్వహించిన ఈతల పోటీలలో జగ్గయ్యపేట డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ నుంచి ముగ్గురు బాలురు పాల్గొని ప్రతితభ చూపారు. ఫౌండర్ పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేసవి ఈత శిక్షణా తరగతులలో శిక్షణ పొందిన కోచ్ పొట్టాబత్తిన సందీప్ నేతత్వంలో పోటీలలో పాల్గొన్నారు. 2 పసిడి, 7 రజితం, 5 కాంస్యం మొత్తం 14 పతాకాలు సాధించారు. విజేతలను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, శ్రీరాం చిన్నబాబు అభినందించారు.
అండర్14 విభాగంలో 1.పాలది వివేక్ రజిత పతకం-3, కాంస్య పతకం-2. 2. కూచిపూడి సుబ్రహ్మణ్య కృష్ణ అండర్ 12 విభాగంలో పసిడి పతకం-1, రజిత పతకం-2, కాంస్య పతకం-1. 3. కూచిపూడి రేవంత్ రాం అండర్ 12 విభాగంలో పసిడి పతకం-1, రజిత పతకం-2, కాంస్య పతకం-2 పతకాలు సాధించారు.

విజేతలకు డ్రీమర్ స్విమ్మింగ్ అసోసియేషన్ టీం మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్, ప్రెసిడెంట్ మందడపు శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ కలి నరేష్, సహాయకులు అడ్డగోటం రమేష్ బాబు, డాక్టర్ సామినేని దీపక్ కుమార్ అభినందించారు.

క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రథమశ్రేణి గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మంగళవారం విద్యార్థులచే పుస్తకాలు చదివించారు. 35 మంది విద్యార్థులకు దేశభక్తి, మాతృభాష, గ్రూప్ డాన్స్, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి పద్మ తెలిపారు.

కొండపల్లి, రాయనపాడు రైల్వేస్టేషన్ల పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి రైల్వేస్టేషన్ అభివద్ధికి కృషి చేస్తానని మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని కొండపల్లి, రాయనపాడు రైల్వేస్టేషన్లను, ఆయా స్టేషన్లో పరిధిలోని సమస్యలను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీ తగ్గించి ప్రయాణికులను వేగంగా గమ్యస్థానాలకు చేర్చేలా రైల్వేశాఖ రాయనపాడు స్టేషన్ను మోడల్‌గా తీర్చిదిద్దిందన్నారు. ప్రధాన స్టేషన్ల తరహాలోనే సదుపాయాలు కల్పించారన్నారు. రూ.12.13 కోట్ల వ్యయంతో రాయనపాడు రైల్వేస్టేషన్ పనులు పూర్తి చేశారన్నారు. ప్లాట్‌ఫాంల నిర్మాణం, వెయిటింగ్ హాల్, టికెట్ కౌంటర్, స్టేషన్ మాస్టర్ గదిని నిర్మించారు. ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు, ఫ్లోరింగ్, గ్రీనరీ ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడినుంచి ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. కొండపల్లి రైల్వే స్టేషన్లో కనీస వసతులు కూడా లేక ప్రయాణికులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎంతో ప్రఖ్యాత చరిత్ర కలిగిన కొండపల్లి రైల్వేస్టేషన్ ఇంతవరకు పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోకపోవటం దురదృష్టకరమన్నారు. దీన్ని అభివృద్ధి చేసేందుకు ఎంపీతో కలిసి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కొండపల్లి ఎస్టి కాలనీ వద్ద రైల్వే లైన్ కింద డ్రైనేజీని పరిశీలించారు. పూడికను తొలగించక పోవడం వల్ల, అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల డ్రైనేజీ నీటితో పాటు వరదనీరు ఉప్పొంగి సమీప గృహాలు వరద ముంపునకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కొండపల్లి వద్ద లెవల్ క్రాసింగ్ (ఎల్.సి) 140 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి), ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు వద్ద ఎల్.సి 147 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి), నిర్మాణ పనులను అతి త్వరలోనే ప్రారంభిస్తారని వెల్లడించారు. బుధవారం జరగనున్న రైల్వే డి.ఆర్.ఎంతో సమావేశంలో ఈ సమస్యలు ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మైలవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మైలవరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎంపి చిన్ని, ఎంఎల్ఎ

ఎంపిని కలిసిన విద్యాసాగర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అలపాటి విద్యాసాగర్ మంగళవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా అలపాటి విద్యాసాగర్‌ను ఎంపికేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. విద్యాసాగర్‌ను టిడిపి సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ కూడా శాలువతో సత్కరించారు. జిల్లాలో గవర్నమెంట్ ఐటిఐ కాలేజీను మంజూరు చేయాల్సిందిగా విద్యాసాగర్ ఎంపి కేశినేని శివనాథ్‌కు విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టి రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఇన్చార్జ్ కె.జగదీశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ రమణ, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, విజయవాడ నగర శాఖ అధ్యక్షుడు సి.వి.ఆర్ ప్రసాద్, ఐ.టి.ఐ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టగుంట రమేష్, నాలువగ తరగతి ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ లతోపాటు ఏపీఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.

జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆకాష్, వేదాంతుకు ర్యాంకులు

విజేతలను అభినందిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జెఇఇ అడ్వాన్స్ 2025 ఫలితాలలో ఆకాశ్ విజయవాడ బ్రాంచ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ అసిస్టెంట్ డైరెక్టర్ సి హెచ్ వి.ఎస్ నరేష్ అన్నారు. జెఈఈ అడ్వాన్స్‌లో జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ మంగళవారం బెంజ్ సర్కిల్ వద్ద గల ఆకాష్ విద్యా సంస్థల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జెఇఇ ఫలితాల్లో విజయవాడ బ్రాంచ్ విద్యార్థి యేరువ మధుసూదనరావు, ఆలిండియా 1720 ర్యాంకు సాధించారని అన్నారు. మరో విద్యార్థి ఉజ్వల్ బాపన్న దొరకు 5093 ర్యాంకు, నిదేశ్ యామినేని 6341 ర్యాంకు, సాధించినట్లు తెలిపారు. అలాగే సూర్య లోకేష్ కల్లూరి, వి.ఆశ్రిత, సాగి రజిత, దేవనబోయిన స్వాతి, నితీష్ రామ్ సుంకర, జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారని అన్నారు. ఆకాశ్ విద్యా సంస్థలు అందిస్తున్న కరికులం, అధ్యాపకుల బోధన వల్లనే చక్కటి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఐఐటిలో ర్యాంకు సాధించేలా తమ సంస్థ ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. విజయవాడ శాఖ నుండి 23 మంది విద్యార్థులకు పైగా ఐఐటిలో సీటు సాధించారని అన్నారు. ఆకాశ్ విద్యా సంస్థలు అందిస్తున్న విద్యా విధానం వల్లనే అన్ని ఫలితాలలో మంచి మార్కులు సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా, గుంటూరు క్లస్టర్ హెడ్ మహేంద్ర విద్యార్థులు, వారి తల్లి దారులు, పలువురు పాల్గొన్నారు.

వేదాంతు విధ్యార్థి దక్ష్ కి జాతీయస్థాయి 15 ర్యాంకు

భారత దేశంలో ఉన్న జెఈఈ తయారీ ప్లాట్ఫామ్‌లలో అగ్రగామిగా ఉన్న వేదాంతు విద్యాసంస్థ తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్సడ్ 2025లో ఫలితాల్లో ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వేదాంతు సహ వ్యవస్థాపకులు అధిపతి ఆనంద్ ప్రకాష్, వంశీకృష్ణ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో వేదాంతు విద్యార్థి దక్ష్ తయలియా ఇండియా మొత్తం లో 15 ర్యాంక్ సాధించారని చెప్పారు. గణితంలో 120 మార్కులు స్కోర్ చేసి కర్ణాటకా రాష్ట్రంలో మొదటి ర్యాంక్‌తో నిలిచారన్నారు. వేదాంతు 3 సంవత్సరాల లాంగ్ టర్మ్ బ్యాచ్‌కి చెందిన విద్యార్థి దక్ష్‌తో పాటూ గోరఖ్పూర్ నుంచి వచ్చిన ప్రఖర్ సింగ్ కూడా ఆల్ ఇండియా స్థాయిలో 92వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. వీరు మాత్రమే కాకుండా జేఈఈలో వేదాంతు విద్యార్థులు 8 మంది టాప్ 100లో, 20 మంది టాప్ 500లో, 83 మంది టాప్ 5,000లో స్థానం సంపాదించారన్నారు.

చెస్ పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కానూరులోని స్కాట్ స్ప్రెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం బ్రిడ్జ్ చెస్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిందని టోర్నమెంట్ డైరెక్టర్ ఎస్.ఎస్.ఫణి కుమార్ తెలిపారు. 40 మంది పాల్గొన్న. ఈ టోర్నమెంట్ ఉత్సాహంగా జరిగిందని అన్నారు. ఐదు రౌండ్లుగా ఈ పోటీలు జరిగాయని అన్నారు. ఈ సందర్భంగా విజేతల వివరాలను తెలిపారు. కొల్లా బావన్, రెడ్డి సాత్విక్, పి.జయ సాకేత్, వి. హితేష్, ఏ.శశాంక్ విజేతలుగా నిలిచారు.

పోషకాహారంతో రోగనిరోధక శక్తి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : బాదం, పసుపు, అల్లం వంటి పోషకాలు అధికంగా ఉండే సూపర్ ఫుడ్‌లను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు రోహిణి పాటిల్ అన్నారు. ఆహార నియమాలు పోషకాహారం అనే అంశంపై మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవడం ద్వారా చక్కటి ఆరోగ్యంతో పాటు కోవిడ్ వంటి విపత్కర సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గణనీయంగా సహాయపడుతుందని పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ సూచిస్తున్నారు. కాలిఫోర్నియా బాదం, పసుపు, అల్లం, వెల్లుల్లి, సిట్రస్ పండ్లు, బొప్పాయి రోగనిరోధక శక్తిని పెంచే సూపర్ ఫుడ్‌లుగా ఉంటాయని అన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న ఝాన్సీ

విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జెఇఇ అడ్వాన్స్‌లో జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన సందర్భంగా నగరంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు పెద్ద ఎత్తున మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎం. జి రోడ్డు లోని శ్రీ చైతన్య కళాశాల వద్ద సంస్థ వ్యవస్థాపకులు ఝాన్సీ లక్ష్మీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జేఈఈ లో శ్రీ చైతన్య విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు తో పాటు ప్రతిష్ఠాత్మకమైన విద్యా సంస్థలలో సీటు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీ కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.